క్లుప్తంగా

మౌలిక సదుపాయాలకు మొదటి ప్రాధాన్యత

మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి



డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న విజయలక్ష్మి

శంకర్‌పల్లి: మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి అన్నారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3, 15 వార్డుల్లో రూ.14 లక్షలతో నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా శంకర్‌పల్లి మున్సిపాలిటీని తీర్చిద్దిడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, వైస్ చైర్మన్ వెంకటరాం రెడ్డి, కౌన్సిలర్లు బాలకృష్ణ, వాణి ప్రకాష్, లావణ్య, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగులో మెలకువలు పాటించండి

ఏఓ గోపాల్



పంటను పరిశీలిస్తున్న ఏఓ గోపాల్

కొత్తూరు: ప్రస్తుతం మొక్కజొన్న పంటను సాగుచేస్తున్న రైతులు పంటను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి గోపాల్ సూచించారు. మండలంలోని సిద్ధాపూర్‌లో పలువురు రైతులు సాగుచేస్తున్న పంటలను ఆయన మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా మొక్కజొన్న, ఆయా కూరగాయాల పంటలకు అందించే నీటి తడులు, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు. సాధ్యమైనంత వరకు రైతులు సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని కోరారు.

మానవత్వం చాటిన అవినాశ్‌రెడ్డి



చెక్కు అందజేస్తున్న అవినాశ్‌రెడ్డి

షాబాద్: జెడ్పీటీసీ పట్నం అవినాశ్ రెడ్డి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేతత్వం గల అవినాశ్‌రెడ్డి షాబాద్‌కు చెందిన నవనీత సామ్యూల్‌ల దివ్యాంగ బాలుడు రాజు(3) ఆరోగ్య పరిస్థితిపై చలించిపోయారు. పుట్టుకతోనే తలలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న రాజుకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆపరేషన్ నిమిత్తం లక్ష రూపాయాలు వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకుంటామన్నారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, రాందేవ్‌యాదవ్ తదితరులున్నారు.

మనోప్రగతి క్యాంపుతో లబ్ధి

ఏపీఎం భగవంతు



మాట్లాడుతున్న ఏపీఎం భగవంతు

కేశంపేట: మానసిక వికలాంగులు పునరావాస కేంద్రంలో నిర్వహిస్తున్న మనోప్రగతి క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం భగవంతు అన్నారు. మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో క్యాంపును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన ఏపీఎం భగవంతు మాట్లాడుతూ.. మానసిక బుద్ధి మాంద్యం ఉన్న పిల్లల తల్లిదండ్రులు నెలలో రెండు సార్లు నిర్వహిస్తున్న మనోప్రగతి క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన వికలాంగులకు ఉచిత బస్సు పాసులను, రైల్వే పాసులను ఇప్పించడం జరగుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీసీ యాదయ్య, స్పీచ్ థెరిపిస్టు సురక్ష, స్పెషల్ ఎడ్యుకేటర్ కవిత, వసంత పాల్గొన్నారు.

మొగులయ్యకు సన్మానం

కందుకూరు: పద్మశ్రీ అవార్డు గ్రహీత, కిన్నెర వాయిద్యకారుడు మొగులయ్యను కందుకూరు పీఎస్‌లో సీఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు శ్రావణ్‌కుమార్, కొండల్, నాగరాజు, సిబ్బందితో పాటు ఎమ్మార్పీఎస్ నాయకుడు కంద పెద్ద నర్సింహ, జైత్వారం మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్మెపల్లి మాలకుంటలో నిర్మించిన వైకుంఠధామం



వైకుంఠధామంలోని స్నానపు గదులను పరిశీలిస్తున్న సంధ్య, చందన

వైకుంఠధామం ప్రారంభం ఎన్నడో?

- మూడేళ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసుకున్న ఎన్మెపల్లి శ్మశానవాటిక
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు.
- ఎన్ఆర్‌జీఎస్ నిధులు నీటి కుంటలో...

మొయినాబాద్‌రూరల్: దాదాపు మూడున్నర ఏళ్ల క్రితం నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న వైకుంఠ ధామం అధికారుల అలసత్వంతో ప్రారంభానికి నోచుకోవడం లేదు. మండల పరిధిలోని ఎన్మెపల్లి గ్రామ సమీపంలో నీటి కుంటలో స్థలాన్ని గుర్తించి మూడున్నర ఏళ్ల క్రితం వైకుంఠధామాన్ని నిర్మించారు. అందులో స్నానాల గదులు, నీటి ట్యాంకులు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను నిర్మించారు. ఎస్ఆర్‌ఈజీఎస్ నిధులు 12 లక్షలతో వైకుంఠధామానికి వినియోగించారు. అయితే ఈ వైకుంఠధామం ఎన్మెపల్లి గ్రామ సమీపంలో ఉన్న మాల కుంటలో నీరులేని సమయంలో స్థలాన్ని గుర్తించి నిర్మించారు. వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో ఆ కుంట అలుగుపారడంతో వైకుంఠ ధామం పూర్తిగా నీటిలో మునిగిపోయింది. ఇప్పటికి అది నీటిలోనే ఉంది. వేసవికాలం వస్తే తప్ప నీటి కుంట నీరు తగ్గదు. నీటి మట్టం తగ్గిపోతే వైకుంఠధామం వాడుకోవడానికి వీలుగా ఉంటుంది. కానీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ వైకుంఠధామాన్ని వినియోగంలోకి తేవడానికి పరిశీలించారు. గత సంవత్సర కాలం క్రితం మండల అభివృద్ధి అధికారి సంధ్య, గ్రామ సర్పంచ్ చందన , పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. కుంటలో నీరు ఉన్న దీనిని వాడుకలోకి తేవచ్చునని స్వయంగా పరిశీలించిన అధికారులే సూచించారు. వైకుంఠధామంలో నీటి వసతి, కరెంటును ఏర్పాటు చేస్తే ప్రజలకు వాడుకలోకి వస్తుందని అప్పట్లో పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ పాలకవర్గానికి తెలియజేశారు. కానీ ఇప్పటికి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లుగా మారిందని ఆ గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైకుంఠధామాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ప్రభుత్వం నిధులు కేటాయించాలి..



ఎన్మెపల్లి వైకుంఠధామంలో విద్యుత్, నీటి సౌకర్యం వసతులు కల్పించేందుకు గ్రామ పంచాయతీలో నిధుల కొరత ఉంది. అధికారులు, ఈ వైకుంఠధామాన్ని వినియోగంలోకి తేవడానికి పరిశీలించారు. గతంలో మండల అభివృద్ధి అధికారి సంధ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తే ఎన్మెపల్లి గ్రామస్తులకు ఈ వైకుంఠధామాన్ని వినియోగంలోకి తెస్తాం.

– చందన, ఎన్మెపల్లి సర్పంచ్

శిక్షణ వేదికలతో రైతులకు ప్రయోజనం

మండల వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్

కేశంపేట: రైతులు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొని సలహాలు, సూచనాలు పాటించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ సూచించారు. మండల పరిధిలోని అల్వాల క్లస్టర్ పరిధిలోని రైతులకు రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ.. రైతులు నానో యూరియా వాడకం, జీవన ఎరువుల వాడకంపైన దృష్టి సారించాలని అన్నారు. 500 ఎంఎల్ నానో యూరియా 50 కిలోల యూరియాతో సమానమని ఆయన చెప్పారు. నానో



రైతులతో మాట్లాడుతున్న అధికారి వినయ్

యూరియాను పంటకు రెండు సార్లు పిచికారీ చేస్తే సరిపోతుందని రైతులకు తెలిపారు. అలాగే, డీఏపీ వాడకం తగ్గించి పీఎస్‌బీ ఎరువును వాడేందుకు రైతులు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అల్వాల, సంగెం, వేములనర్వ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణ కోసమే తనిఖీలు



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై ఎక్బాల్

రాజేంద్రనగర్ జోన్ ట్రాఫిక్ ఎస్సై ఎక్బాల్

మొయినాబాద్‌రూరల్: ప్రమాదాల నివారణ కోసం , పై అధికారుల సూచనల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని రాజేంద్రనగర్ జోన్ ట్రాఫిక్ ఎస్సై ఎక్బాల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జేబీఐటీ ఇంజనీరింగ్ కళాశాల ముందు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ప్రభుత్వం ప్రమాదాల నివారణ కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుందని తాగి నడిపిన వారు ప్రమాదాలకు గురై తమ కుటుంబాలకు తీరని శోకం కలుగజేస్తారని అన్నారు. ముఖ్యంగా యువకులే మద్యం మత్తుకు అలవాటై వాహనాలు నడపడం అధికంగా వారే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడుతున్నారన్నారు. ఈ తనిఖీల్లో ఎఎస్సై గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. షాద్‌నగర్ పరిధిలోని నందిగామ, చించోడ్, కొత్తూరు, కేశంపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహించేందుకు కొత్తగా వచ్చిన వైద్యులు తులసి, స్రవంతి, హరికిషన్, తబస్సుమ్, నిఖిత, ఆనం నిజాంలతో మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. విధి నిర్వహణలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని సూచించారు. గతంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో వైద్యుల కొరత ఉండేదని, ప్రస్తుతం కొత్త వైద్య సిబ్బంది రావడంతో సమస్య తీరిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశలను సమన్వయం చేసుకుంటూ వైద్యులు ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జయలక్ష్మి

రథశాల కూల్చొద్దంటూ ఆందోళన

రోడ్డుపై బైఠాయించిన హిందువాహిని, బజరంగ్‌దళ్ నేతలు

షాద్‌నగర్: పాత జాతీయ రహదారి విస్తరణలో భాగంగా వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన రథశాలను కూల్చొద్దంటూ మంగళవారం షాద్‌నగర్‌లో హిందువాహిని, బజరంగ్‌దళ్ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జానంపేట వేంకటేశ్వర స్వామి దేవాలయం ఎదుట ఉన్న రోడ్డుపై నేతలు బైఠాయించారు. దీంతో రోడ్డుపై వాహనాల రాకపోకలకు కొంత సేపు ఆటంకం ఏర్పడింది. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ విభాగ్ కో కన్వీనర్ గూడెంరమేష్, హిందు వాహిని షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు అముడాపురం శేఖర్ మాట్లాడుతూ.. జానంపేటలో ఉన్న వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సుమారు 400 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. పురాతనమైన చరిత్ర కలిగిన ఆలయానికి సంబంధించిన రథశాలను రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు కూల్చివేస్తామని చెప్పడం సరికాదన్నారు. హిందువుల సంస్కృతి, సంప్రదాయాలను, సంపదను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రథశాల తొలగించాడాన్ని హిందువులందరు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని అన్నారు. హిందు ధర్మం కోసం దేవాలయాల రక్షణ కోసం ప్రాణాలు అర్పించేందుకైనా తాము సిద్ధమని తెలిపారు. పురాతమైన రథశాల తొలగించేందుకు ప్రయత్నిస్తే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏసీపీ కుష్మాలర్ పోలీసు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేపట్టిన నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్యాట వంశీ, హన్మంత్ రెడ్డి, సురేష్, మణికంఠ, శ్రవణ్, సల్లా మహేష్, మధు, వినయ్ పాల్గొన్నారు.



రథశాల ఎదుట ఆందోళన చేస్తున్న నేతలు



నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

అధికారులపై చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

కొత్తూరు: క్రషర్ల నిర్వాహకుల సౌలభ్యం కోసం స్థానిక పోలీసులు, పంచాయతీరాజ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కుమ్మక్కై జేపీదర్గా ఆవరణలో కొన్ని కట్టడాలను బలవంతంగా తొలగించడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆరోపించారు. ఇందులో భాగంగా ఆయన మంగళవారం బాధితులకు మద్దతు తెలపడంతో పాటు తొలగించిన కట్టడాలను పరిశీలించారు. అనంతరం జంగయ్య మాట్లాడుతూ.. సిద్ధాపూర్ శివారులోని స్టోన్‌క్రషర్ యూనిట్ల వద్దకు వెళ్లేందుకు జేపీదర్గా ఆవరణలో రోడ్డును విస్తరిస్తున్నట్లు తెలిపారు. కాగా, ఈ విస్తరణకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు...అనుమతులు లేవన్నారు. ఒకవేళ ప్రభుత్వం రోడ్డు విస్తరణ కోసం దుకాణాలను తొలగించాలని నోటీసులు ఇస్తే తాము కూడా స్వాగతిస్తామన్నారు. ఇక్కడ మాత్రం క్రషర్ నిర్వాహకులతో వివిధ శాఖల అధికారులు కుమ్మక్కై రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న దుకాణాలను బలవంతంగా తొలగించినట్లు పేర్కొన్నారు. దీంతో దుకాణాలపై ఆధారపడి గత 25 ఏళ్లుగా జీవనం సాగిస్తున్న పలువురు రోడ్డున పడ్డారని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేందుకు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు, నాయకులు షకీల్, ఎల్లయ్య, మైసయ్య,బాధితులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

షాద్‌నగర్: గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ షాద్‌నగర్ నియోజకవర్గ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. షాద్‌నగర్ తాలుక సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నడికూడ అంజయ్యయాదవ్, ఉపాధ్యక్షుడిగా భాస్కర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌నాయక్, కోశాధికారిగా నర్సింలు, గౌరవాధ్యక్షుడిగా మల్లేష్, వెంకటేశ్,అంజయ్య, నర్సింలుయాదవ్, అంజయ్య, రవినాయక్, రాజులను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి నియామక పత్రం అందజేశారు.



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనియన్ సభ్యులు, సిబ్బంది

అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.గీత

చేవెళ్ల: కేజీబీవీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.గీత అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో మంగళవారం నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 475 కేజీబీవీ హాస్టళ్లో ఏడువేలకు పైగా కార్మికులు నాన్‌టీచింగ్ సిబ్బందిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. అతి తక్కువ వేతనాలతో మహిళా కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న ఈ కార్మికుల సమస్యలు అనేకం ఉన్నాయని చెప్పారు. కనీసం వారాంతపు సెలవులకు కూడా నోచుకోవడం లేదన్నారు. పని ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. కార్మికుల సమస్యలను తెలుసుకొని యూనియన్ పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్మికుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ కోసం ఈ మహాసభలలో చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈనెల 11వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి, జీతాలు పెంచాలని, ఇతర ఉద్యోగులకు కల్పించినట్లుగా అన్ని సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్లు ప్రభుత్వం ముందుకు తీసుకుపోవాలని సంఘం నిర్ణయించనుందని చెప్పారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది స్వప్న, రాజేశ్వరి, హైమావతి, సుజాత, నర్సమ్మ, లోక్మ, మనీల, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాజేశ్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, సురేశ్, తదితరులు ఉన్నారు.

భక్తులకు అన్నదానం



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్‌టౌన్: పట్టణంలోని శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో మంగళవారం పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, రమాదేవి దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. కార్యక్రమంలో నాయకులు బాబయ్య, విజయ్‌భాస్కర్, రుషి, అభిరాం, ప్రదీప్, ప్ర వీణ్, నర్సింహ్మ, పాండురంగారెడ్డి, శ్రీధర్‌రె డ్డి, బోయ నర్సింహ్మ, అంజయ్య, సురేష్‌చారి, శ్యాంసుందర్ రెడ్డి, సుధీర్, నిర్వాహకులుచంద్రశేఖర్, విశ్వం, నందీశ్వర్, మంజుశ్రీ రఘు, శ్రీను పాల్గొన్నారు.

కారు బీభత్సం.. కేసు నమోదు

శంషాబాద్: అర్ధరాత్రి ఓ వైద్య విద్యార్థి కారుతో బీభత్సం సృష్టించాడు. రోడ్డుపై వెళ్తున్న వాహనాలను ఢీ కొట్టడంతో పాటు వారితో దురుసుగా ప్రవర్తించాడు. ఈ ఘటనలో ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధి ఎయిర్‌పోర్టు రోడ్డులో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రాత్రి 1.20 గంటల సమయంలో ఎయిర్‌పోర్టు రెండో రోటరీ వద్ద బంజారాహిల్స్‌కు చెందిన వైద్య విద్యార్థి గౌతమ్ మెహతి(25) అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ముందుగా వెళ్తున్న ఆటోను వెనక నుంచి ఢీ కొట్టాడు. దీంతో ఆటో డ్రైవింగ్ తాజుద్దీన్ తలకు తీవ్ర గాయమైంది. కాగా మరికొద్ది సేపటికే ఎయిర్‌పోర్టు వైపు వెళ్తున్న మరో కారును ఢీ కొట్టగా.. కారు వెనక భాగంతో పాటు ఎడమవైపు కూడా ధ్వంసమైంది. వీరితో పాటు ఓ ద్విచక్రవాహనదారుడిని ఢీ కొట్టాడు. బాధితుల ఫిర్యాదుతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు చేపట్టగా.. మద్యం తాగినట్టు తేలలేదు. దీంతో అతడు మరేదైనా మత్తుపదార్థాలు సేవించాడా.. అనే అనుమానంతో పోలీసులు రక్తనమునాలను తీసుకుని ల్యాబ్‌కు పంపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరం

రాజేంద్రనగర్: ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీతాగౌరీశంకర్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ న్యూఫ్రెండ్స్ కాలనీలోని మైసమ్మ దేవాలయంలో 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయూష్ విభాగం' ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారు. డాక్టర్లు, నర్సులు, కాలనీ వాసులు వెంకటేష్ తదితరులున్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

కొందుర్గు: మండల పరిధిలోని సంజీవపురం చింతల వేంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొలుముల కృష్ణ, ఉపాధ్యక్షుడిగా రాజనర్సింహారెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా రాఘవేందర్‌గౌడ్, పద్మమ్మ, సుధాకర్‌గౌడ్, గోపాల్‌నాయక్, ఇస్తారయ్య సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం ఈ నెల రెండవ వారంలో మొదలయ్యే స్వామివారి జాతర ఉత్సవాలపై చర్చించారు. అందరు సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు కృష్ణ సూచించారు.

ప్రసాదాల విక్రయాలకు వేలం పాట..

ఈ సందర్భంగా జాతరలో భక్తులకు విక్రయించనున్న టెంకాయల దుకాణం ఏర్పాటు కోసం వేలం పాటలో పాల్గొని కుంటోళ్ల రమేష్ రూ. 57 వేలకు దక్కించుకున్నారు. అదేవిధంగా లడ్డు ప్రసాదం రూ. 10 వేలకు కల్లెపు వెంకటయ్య, దర్శనం టికెట్లను రూ. 12,800/-లకు రాజునాయక్ దక్కించుకున్నారు. అలాగే స్వామివారి దేవాలయం ఆవరణలో ఉన్న చింతచెట్లకు సంబంధించిన చింతపండు తీసుకోవడం కోసం రూ. 30 వేలకు రాజునాయక్ దక్కించుకున్నారు. కార్యక్రమంలో విశ్వనాథ్‌పూర్, వెంకిర్యాల, సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, లింగంగౌడ్, నర్సింలు, పూజారి విజయ్‌కుమార్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వివిధ గ్రామాల ప్రజలు

ఫ్రీ కాస్ట్‌ను తొలగించాలని గ్రామస్తుల ధర్నా



ఆందోళన చేస్తున్న బుగ్గోని గూడ గ్రామస్తులు

నందిగామ: రహదారి నుంచి రైతులు తమ పొలాలకు వెళ్లకుండా ఉండేందుకు కాన్హా శాంతి వనం నిర్వాహకులు వేసిన ఫ్రీ కాస్ట్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామస్తులు మంగళవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. శ్రీ రామచంద్ర మిషన్(కాన్హా శాంతి వనం)కు మద్దూరు శివారు నుంచి సుమారు రూ.7 కోట్ల ప్రభుత్వ నిధులతో రోడ్డు వేశారని, ప్రస్తుతం అందులో నుంచి రైతులను వెళ్లకుండా ఫ్రీ కాస్ట్ ప్రహరీని నిర్మించి అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిధులతో రోడ్డును వేసినా కేవలం కాన్హా శాంతి వనానికే పరిమితమా.. లేక ప్రజలందరికి వర్తిస్తుందా.. అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాన్హా శాంతి వనం నిర్వాహకులు ఎన్నో నక్షా బాటలు కబ్జా చేశారని ఆరోపించారు. రోడ్డు పక్కన వేసిన ఫ్రీ కాస్ట్‌ను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డుకు అడ్డుగా వేసిన ఫ్రీ కాస్ట్‌ను తొలగించే వరకు బుగ్గోనిగూడ నుంచి కాన్హా శాంతి వనానికి వెళ్లే రోడ్డును మూసి వేస్తున్నట్లు గ్రామస్తులు ప్రకటించారు. ఫ్రీ కాస్ట్‌ను తొలగిస్తేనే ఇక్కడ వారికి దారి వదులుతామని వారు రోడ్డుకు అడ్డుగా కర్రలు, రాళ్లు వేసి ఆందోళన చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణపై స్పష్టత ఇవ్వాలి

బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్

షాద్‌నగర్‌రూరల్: పాత జాతీయ రహదారి విస్తరణపై అధికారులు స్పష్టత ఇవ్వాలని బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొత్తూరు నుంచి షాద్‌నగర్ అన్నారం వైజంక్షన్ వరకు విస్తరిస్తున్న పాత జాతీయ రహదారి నిర్మాణంపై అధికారులు, పాలకులు ప్రజలకు పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ చేపడుతుంటే ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు ప్రక్కల ఉన్న భవన నిర్మాణ యజమానులతో ఎందుకు సమావేశం ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఇష్టం వచ్చినట్లుగా రోడ్డును విస్తరిస్తామని చెప్పడం సరికాదన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా లింగారెడ్డిగూడ వద్ద దేవాలయాన్ని తీసివేయడం, షాద్‌నగర్‌లో వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన రథశాలను తొలగిస్తామని చెప్పడం దేనికి సాంకేతమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు విజయ్‌భాస్కర్, నర్సింహ్మాయాదవ్, కుర్మయ్య, ప్రదీప్, రుషికేష్, మోహన్‌నాయక్, సుధాకర్, అశోక్, ప్యాట అశోక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

క్లుప్తంగా

మౌలిక సదుపాయాలకు మొదటి ప్రాధాన్యత

మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి



డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న విజయలక్ష్మి

శంకర్‌పల్లి: మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి అన్నారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3, 15 వార్డుల్లో రూ.14 లక్షలతో నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా శంకర్‌పల్లి మున్సిపాలిటీని తీర్చిద్దిడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, వైస్ చైర్మన్ వెంకటరాం రెడ్డి, కౌన్సిలర్లు బాలకృష్ణ, వాణి ప్రకాష్, లావణ్య, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగులో మెలకువలు పాటించండి

ఏఓ గోపాల్



పంటను పరిశీలిస్తున్న ఏఓ గోపాల్

కొత్తూరు: ప్రస్తుతం మొక్కజొన్న పంటను సాగుచేస్తున్న రైతులు పంటను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి గోపాల్ సూచించారు. మండలంలోని సిద్ధాపూర్‌లో పలువురు రైతులు సాగుచేస్తున్న పంటలను ఆయన మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా మొక్కజొన్న, ఆయా కూరగాయాల పంటలకు అందించే నీటి తడులు, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు. సాధ్యమైనంత వరకు రైతులు సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని కోరారు.

మానవత్వం చాటిన అవినాశ్‌రెడ్డి



చెక్కు అందజేస్తున్న అవినాశ్‌రెడ్డి

షాబాద్: జెడ్పీటీసీ పట్నం అవినాశ్ రెడ్డి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేతత్వం గల అవినాశ్‌రెడ్డి షాబాద్‌కు చెందిన నవనీత సామ్యూల్‌ల దివ్యాంగ బాలుడు రాజు(3) ఆరోగ్య పరిస్థితిపై చలించిపోయారు. పుట్టుకతోనే తలలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న రాజుకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆపరేషన్ నిమిత్తం లక్ష రూపాయలు వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకుంటామన్నారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, రాందేవ్‌యాదవ్ తదితరులున్నారు.

మనోప్రగతి క్యాంపుతో లబ్ధి

ఏపీఎం భగవంతు



మాట్లాడుతున్న ఏపీఎం భగవంతు

కేశంపేట: మానసిక వికలాంగులు పునరావాస కేంద్రంలో నిర్వహిస్తున్న మనోప్రగతి క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం భగవంతు అన్నారు. మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో క్యాంపును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన ఏపీఎం భగవంతు మాట్లాడుతూ.. మానసిక బుద్ధి మాంద్యం ఉన్న పిల్లల తల్లిదండ్రులు నెలలో రెండు సార్లు నిర్వహిస్తున్న మనోప్రగతి క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన వికలాంగులకు ఉచిత బస్సు పాసులను, రైల్వే పాసులను ఇప్పించడం జరగుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీసీ యాదయ్య, స్పీచ్ థెరిపిస్టు సురక్ష, స్పెషల్ ఎడ్యుకేటర్ కవిత, వసంత పాల్గొన్నారు.

మొగులయ్యకు సన్మానం

కందుకూరు: పద్మశ్రీ అవార్డు గ్రహీత, కిన్నెర వాయిద్యకారుడు మొగులయ్యను కందుకూరు పీఎస్‌లో సీఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, కొండల్, నాగరాజు, సిబ్బందితో పాటు ఎమ్మార్పీఎస్ నాయకుడు కంద పెద్ద నర్సింహ, జైత్వారం మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్కెపల్లి మాలకుంటలో నిర్మించిన వైకుంఠధామం



వైకుంఠధామంలోని స్నానపు గదులను పరిశీలిస్తున్న సంధ్య, చందన

వైకుంఠధామం ప్రారంభం ఎన్నడో?

- మూడేళ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసుకున్న ఎన్కెపల్లి శ్మశానవాటిక
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు.
- ఎన్ఆర్‌జీఎస్ నిధులు నీటి కుంటలో…

మొయినాబాద్‌రూరల్: దాదాపు మూడున్నర ఏళ్ల క్రితం నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న వైకుంఠధామం అధికారుల అలసత్వంతో ప్రారంభానికి నోచుకోవడం లేదు. మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామ సమీపంలో నీటి కుంటలో స్థలాన్ని గుర్తించి మూడున్నర ఏళ్ల క్రితం వైకుంఠధామాన్ని నిర్మించారు. అందులో స్నానాల గదులు, నీటి ట్యాంకులు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను నిర్మించారు. ఎస్ఆర్‌ఈజీఎస్ నిధులు 12 లక్షలతో వైకుంఠధామానికి వినియోగించారు. అయితే ఈ వైకుంఠధామం ఎన్కెపల్లి గ్రామ సమీపంలో ఉన్న మాల కుంటలో నీరులేని సమయంలో స్థలాన్ని గుర్తించి నిర్మించారు. వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో ఆ కుంట అలుగుపారడంతో వైకుంఠధామం పూర్తిగా నీటిలో మునిగిపోయింది. ఇప్పటికి అది నీటిలోనే ఉంది. వేసవికాలం వస్తే తప్ప నీటి కుంట నీరు తగ్గదు. నీటి మట్టం తగ్గిపోతే వైకుంఠధామం వాడుకోవడానికి వీలుగా ఉంటుంది. కానీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ వైకుంఠధామాన్ని వినియోగంలోకి తేవడానికి పరిశీలించారు. గత సంవత్సర కాలం క్రితం మండల అభివృద్ధి అధికారి సంధ్య, గ్రామ సర్పంచ్ చందన , పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. కుంటలో నీరు ఉన్న దీనిని వాడుకలోకి తేవచ్చునని స్వయంగా పరిశీలించిన అధికారులే సూచించారు. వైకుంఠధామంలో నీటి వసతి, కరెంటును ఏర్పాటు చేస్తే ప్రజలకు వాడుకలోకి వస్తుందని అప్పట్లో పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ పాలకవర్గానికి తెలియజేశారు. కానీ ఇప్పటికి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లుగా మారిందని ఆ గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైకుంఠధామాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ప్రభుత్వం నిధులు కేటాయించాలి..



ఎన్కెపల్లి వైకుంఠధామంలో విద్యుత్, నీటి సౌకర్యం వసతులు కల్పించేందుకు గ్రామ పంచాయతీలో నిధుల కొరత ఉంది. అధికారులు, ఈ వైకుంఠధామాన్ని వినియోగంలోకి తేవడానికి పరిశీలించారు. గతంలో మండల అభివృద్ధి అధికారి సంధ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తే ఎన్కెపల్లి గ్రామస్తులకు ఈ వైకుంఠధామాన్ని వినియోగంలోకి తెస్తాం.

– చందన, ఎన్కెపల్లి సర్పంచ్

శిక్షణ వేదికలతో రైతులకు ప్రయోజనం

మండల వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్



రైతులతో మాట్లాడుతున్న అధికారి వినయ్

కేశంపేట: రైతులు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొని సలహాలు, సూచనాలు పాటించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ సూచించారు. మండల పరిధిలోని అల్వాల క్లస్టర్ పరిధిలోని రైతులకు రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ.. రైతులు నానో యూరియా వాడకం, జీవన ఎరువుల వాడకంపైన దృష్టి సారించాలని అన్నారు. 500 ఎంఎల్ నానో యూరియా 50 కిలోల యూరియాతో సమానమని ఆయన చెప్పారు. నానో యూరియాను పంటకు రెండు సార్లు పిచికారీ చేస్తే సరిపోతుందని రైతులకు తెలిపారు. అలాగే, డీఏపీ వాడకం తగ్గించి పీఎస్‌బీ ఎరువును వాడేందుకు రైతులు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అల్వాల, సంగెం, వేములనర్వ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణ కోసమే తనిఖీలు



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై ఎక్బాల్

రాజేంద్రనగర్ జోన్ ట్రాఫిక్ ఎస్సై ఎక్బాల్

మొయినాబాద్‌రూరల్: ప్రమాదాల నివారణ కోసం , పై అధికారుల సూచనల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని రాజేంద్ర నగర్ జోన్ ట్రాఫిక్ ఎస్సై ఎక్బాల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జేబీఐటీ ఇంజనీరింగ్ కళాశాల ముందు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. ప్రభుత్వం ప్రమాదాల నివారణ కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుందని తాగి నడిపిన వారు ప్రమాదాలకు గురై తమ కుటుంబాలకు తీరని శోకం కలుగజేస్తారని అన్నారు. ముఖ్యంగా యువకులే మద్యం మత్తుకు అలవాటై వాహనాలు నడపడం అధికంగా వారే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడుతున్నారన్నారు. ఈ తనిఖీల్లో ఎఎస్సై గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. షాద్‌నగర్ పరిధిలోని నందిగామ, చించోడ్, కొత్తూరు, కేశంపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహించేందుకు కొత్తగా వచ్చిన వైద్యులు తులసి, స్రవంతి, హరికిషన్, తబస్సుమ్, నిఖిత, ఆనం నిజాంలతో మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. విధి నిర్వహణలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని సూచించారు. గతంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో వైద్యుల కొరత ఉండేదని, ప్రస్తుతం కొత్త వైద్య సిబ్బంది రావడంతో సమస్య తీరిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశలను సమన్వయం చేసుకుంటూ వైద్యులు ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జయలక్ష్మి

రథశాల కూల్చొద్దంటూ ఆందోళన

రోడ్డుపై బైఠాయించిన హిందువాహిని, బజరంగ్‌దళ్ నేతలు



రథశాల ఎదుట ఆందోళన చేస్తున్న నేతలు



నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

షాద్‌నగర్: పాత జాతీయ రహదారి విస్తరణలో భాగంగా వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన రథశాలను కూల్చొద్దంటూ మంగళవారం షాద్‌నగర్‌లో హిందువాహిని, బజరంగ్‌దళ్ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జానంపేట వేంకటేశ్వర స్వామి దేవాలయం ఎదుట ఉన్న రోడ్డుపై నేతలు బైఠాయించారు. దీంతో రోడ్డుపై వాహనాల రాకపోకలకు కొంత సేపు ఆటంకం ఏర్పడింది. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ విభాగ్ కో కన్వీనర్ గూడెంరమేష్, హిందు వాహిని షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు అముడాపురం శేఖర్ మాట్లాడుతూ.. జానంపేటలో ఉన్న వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సుమారు 400 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. పురాతనమైన చరిత్ర కలిగిన ఆలయానికి సంబంధించిన రథశాలను రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు కూల్చివేస్తామని చెప్పడం సరికాదన్నారు. హిందువుల సంస్కృతి, సంప్రదాయాలను, సంపదను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రథశాల తొలగించడాన్ని హిందువులందరు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని అన్నారు. హిందు ధర్మం కోసం దేవాలయాల రక్షణ కోసం ప్రాణాలు అర్పించేందుకైనా తాము సిద్ధమని తెలిపారు. పురాతమైన రథశాల తొలగించేందుకు ప్రయత్నిస్తే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏసీపీ కుష్కాలర్ పోలీసు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేపట్టిన నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్యాట వంశీ, హన్మంత్ రెడ్డి, సురేష్, మణికంఠ, శ్రవణ్, సల్లా మహేష్, మధు, వినయ్ పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

కొత్తూరు: క్రషర్ల నిర్వాహకుల సౌలభ్యం కోసం స్థానిక పోలీసులు, పంచాయతీరాజ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కుమ్మక్కై జేపీదర్గా ఆవరణలో కొన్ని కట్టడాలను బలవంతంగా తొలగించడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆరోపించారు. ఇందులో భాగంగా ఆయన మంగళవారం బాధితులకు మద్దతు తెలపడంతో పాటు తొలగించిన కట్టడాలను పరిశీలించారు. అనంతరం జంగయ్య మాట్లాడుతూ.. సిద్ధాపూర్ శివారులోని స్టోన్‌క్రషర్ యూనిట్ల వద్దకు వెళ్లేందుకు జేపీదర్గా ఆవరణలో రోడ్డును విస్తరిస్తున్నట్లు తెలిపారు. కాగా, ఈ విస్తరణకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు...అనుమతులు లేవన్నారు. ఒకవేళ ప్రభుత్వం రోడ్డు విస్తరణ కోసం దుకాణాలను తొలగించాలని నోటీసులు ఇస్తే తాము కూడా స్వాగతిస్తామన్నారు. ఇక్కడ మాత్రం క్రషర్ నిర్వాహకులతో వివిధ శాఖల అధికారులు కుమ్మక్కై రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న దుకాణాలను బలవంతంగా తొలగించినట్లు పేర్కొన్నారు. దీంతో దుకాణాలపై ఆధారపడి గత 25 ఏళ్లుగా జీవనం సాగిస్తున్న పలువురు రోడ్డున పడ్డారని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేందుకు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు, నాయకులు షకీల్, ఎల్లయ్య, మైసయ్య,బాధితులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్‌టౌన్: పట్టణంలోని శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో మంగళవారం పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, రమాదేవి దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. కార్యక్రమంలో నాయకులు బాబయ్య, విజయ్‌భాస్కర్, రుషి, అభిరాం, ప్రదీప్, ప్ర వీణ్, నర్సింహ్మ, పాండురంగారెడ్డి, శ్రీధర్‌రె డ్డి, బోయ నర్సింహ్మ, అంజయ్య, సురేష్‌చారి, శ్యాంసుందర్ రెడ్డి, సుధీర్, నిర్వాహకులుచంద్రశేఖర్, విశ్వం, నందీశ్వర్, మంజుశ్రీ రఘు, శ్రీను పాల్గొన్నారు.

కారు బీభత్సం.. కేసు నమోదు

శంషాబాద్: అర్ధరాత్రి ఓ వైద్య విద్యార్థి కారుతో బీభత్సం సృష్టించాడు. రోడ్డుపై వెళ్తున్న వాహనాలను ఢీ కొట్టడంతో పాటు వారితో దురుసుగా ప్రవర్తించాడు. ఈ ఘటనలో ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధి ఎయిర్‌పోర్టు రోడ్డులో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రాత్రి 1.20 గంటల సమయంలో ఎయిర్‌పోర్టు రెండో రోటరీ వద్ద బంజారాహిల్స్‌కు చెందిన వైద్య విద్యార్థి గౌతమ్ మెహతి(25) అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ముందుగా వెళ్తున్న ఆటోను వెనక నుంచి ఢీ కొట్టాడు. దీంతో ఆటో డ్రైవింగ్ తాజుద్దీన్ తలకు తీవ్ర గాయమైంది. కాగా మరికొద్ది సేపటికే ఎయిర్‌పోర్టు వైపు వెళ్తున్న మరో కారును ఢీ కొట్టగా.. కారు వెనక భాగంతో పాటు ఎడమవైపు కూడా ధ్వంసమైంది. వీరితో పాటు ఓ ద్విచక్రవాహనదారుడిని ఢీ కొట్టాడు. బాధితుల ఫిర్యాదుతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు చేపట్టగా.. మద్యం తాగినట్లు తేలలేదు. దీంతో అతడు మరేవైనా మత్తుపదార్థాలు సేవించాడా.. అనే అనుమానంతో పోలీసులు రక్తనమునాలను తీసుకుని ల్యాబ్‌కు పంపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరం

రాజేంద్రనగర్: ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీతాగౌరీశంకర్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ న్యూఫ్రెండ్స్ కాలనీలోని మైసమ్మ దేవాలయంలో 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయూష్ విభాగం' ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారు. డాక్టర్లు, నర్సులు, కాలనీవాసులు వెంకటేష్ తదితరులున్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

కొందుర్గు: మండల పరిధిలోని సంజీవపురం చింతల వేంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొలుముల కృష్ణ, ఉపాధ్యక్షుడిగా రాజనర్సింహరెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా రాఘవేందర్‌గౌడ్, పద్మమ్మ, సుధాకర్‌గౌడ్, గోపాల్‌నాయక్, ఇస్తారయ్య సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం ఈ నెల రెండవ వారంలో మొదలయ్యే స్వామివారి జాతర ఉత్సవాలపై చర్చించారు. అందరు సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు కృష్ణ సూచించారు.

ప్రసాదాల విక్రయాలకు వేలం పాట..

ఈ సందర్భంగా జాతరలో భక్తులకు విక్రయించునున్న టెంకాయల దుకాణం ఏర్పాటు కోసం వేలం పాటలో పాల్గొని కుంటోళ్ల రమేష్ రూ. 57 వేలకు దక్కించుకున్నారు. అదేవిధంగా లడ్డు ప్రసాదం రూ. 10 వేలకు కల్లెపు వెంకటయ్య, దర్శనం టికెట్లను రూ. 12,800/–లకు రాజునాయక్ దక్కించుకున్నారు. అలాగే స్వామివారి దేవాలయం ఆవరణలో ఉన్న చింతచెట్లకు సంబంధించిన చింతపండు తీసుకోవడం కోసం రూ. 30 వేలకు రాజునాయక్ దక్కించుకున్నారు. కార్యక్రమంలో విశ్వనాథ్‌పూర్, వెంకిర్యాల, సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, లింగం గౌడ్, నర్సింలు, పూజారి విజయ్‌కుమార్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వివిధ గ్రామాల ప్రజలు

నూతన కార్యవర్గం ఎన్నిక

షాద్‌నగర్: గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ షాద్‌నగర్ నియోజకవర్గ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. షాద్‌నగర్ తాలుక సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నడికూడ అంజయ్యయాదవ్, ఉపాధ్యక్షుడిగా భాస్కర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌నాయక్, కోశాధికారిగా నర్సింలు, గౌరవాధ్యక్షుడిగా మల్లేష్, వెంకటేశ్,అంజయ్య, నర్సింలుయాదవ్, అంజయ్య, రవినాయక్, రాజులను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి నియామక పత్రం అందజేశారు.



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనియన్ సభ్యులు, సిబ్బంది

అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.గీత

చేవెళ్ల: కేజీబీవీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.గీత అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో మంగళవారం నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 475 కేజీబీవీ హాస్టళ్లో ఏడువేలకు పైగా కార్మికులు నాన్‌టీచింగ్ సిబ్బందిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. అతి తక్కువ వేతనాలతో మహిళా కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న ఈ కార్మికుల సమస్యలు అనేకం ఉన్నాయని చెప్పారు. కనీసం వారాంతపు సెలవులకు కూడా నోచుకోవడం లేదన్నారు. పని ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. కార్మికుల సమస్యలను తెలుసుకొని యూనియన్ పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్మికుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ కోసం ఈ మహాసభలలో చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈనెల 11వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి, జీతాలు పెంచాలని, ఇతర ఉద్యోగులకు కల్పించినట్లుగా అన్ని సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్లు ప్రభుత్వం ముందుకు తీసుకుపోవాలని సంఘం నిర్ణయించనుందని చెప్పారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది స్వప్న, రాజేశ్వరి, హైమావతి, సుజాత, నర్సమ్మ, లోఈశ్మ, మనీల, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాజేశ్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, సురేశ్, తదితరులు ఉన్నారు.

ఫ్రీ కాస్ట్‌ను తొలగించాలని గ్రామస్తుల ధర్నా



ఆందోళన చేస్తున్న బుగ్గోని గూడ గ్రామస్తులు

నందిగామ: రహదారి నుంచి రైతులు తమ పొలాలకు వెళ్లకుండా ఉండేందుకు కాన్హా శాంతి వనం నిర్వాహకులు వేసిన ఫ్రీ కాస్ట్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామస్తులు మంగళవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. శ్రీ రామచంద్ర మిషన్(కాన్హా శాంతి వనం)కు మద్దూరు శివారు నుంచి సుమారు రూ.7 కోట్ల ప్రభుత్వ నిధులతో రోడ్డు వేశారని, ప్రస్తుతం అందులో నుంచి రైతులను వెళ్లకుండా ఫ్రీ కాస్ట్ ప్రహరీని నిర్మించి అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిధులతో రోడ్డును వేసినా కేవలం కాన్హా శాంతి వనానికే పరిమితమా.. లేక ప్రజలందరికి వర్తిస్తుందా.. అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాన్హా శాంతి వనం నిర్వాహకులు ఎన్నో నక్షా బాటలు కబ్జా చేశారని ఆరోపించారు. రోడ్డు పక్కన వేసిన ఫ్రీ కాస్ట్‌ను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డుకు అడ్డుగా వేసిన ఫ్రీ కాస్ట్‌ను తొలగించే వరకు బుగ్గోనిగూడ నుంచి కాన్హా శాంతి వనానికి వెళ్లే రోడ్డును మూసి వేస్తున్నట్లు గ్రామస్తులు ప్రకటించారు. ఫ్రీ కాస్ట్‌ను తొలగిస్తేనే ఇక్కడ వారికి దారి వదులుతామని వారు రోడ్డుకు అడ్డుగా కర్రలు, రాళ్లు వేసి ఆందోళన చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణపై స్పష్టత ఇవ్వాలి

బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్

షాద్‌నగర్‌రూరల్: పాత జాతీయ రహదారి విస్తరణపై అధికారులు స్పష్టత ఇవ్వాలని బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొత్తూరు నుంచి షాద్‌నగర్ అన్నారం వైజంక్షన్ వరకు విస్తరిస్తున్న పాత జాతీయ రహదారి నిర్మాణంపై అధికారులు, పాలకులు ప్రజలకు పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ చేపడుతుంటే ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు ప్రక్కల ఉన్న భవన నిర్మాణ యజమానులతో ఎందుకు సమావేశం ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఇష్టం వచ్చినట్లుగా రోడ్డును విస్తరిస్తామని చెప్పడం సరికాదన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా లింగారెడ్డిగూడ వద్ద దేవాలయాన్ని తీసివేయడం, షాద్‌నగర్‌లో వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన రథశాలను తొలగిస్తామని చెప్పడం దేనికి సాంకేతమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు విజయ్‌భాస్కర్, నర్సింహ్మయాదవ్, కుర్మయ్య, ప్రదీప్, రుషికేష్, మోహన్‌నాయక్, సుధాకర్, అశోక్, ప్యాట అశోక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి